# దొడ్డివాకిలి వ్యూహం

పైడిమర్రి వేంకటసుబ్బారావు శర్మ

★

ఇంకా తెల్లవారలేదు. మా ఆవిడ కార్యక్రమము ఆరంభమైనది మేలుకొలుపులతో. నేను నిద్రమంచముమీద పడుకొనియే వున్నాను కండ్లు మూసికొని ఆ మేల్కొలుపులు వింటూ బద్ధకముగా.

తెల్లవారితే ఆఫీసుకు వెళ్ళవలసిన గొడవ ఒకటి ఉన్నదిగదా! ఇంటిలో ఒకర్తె, చేతిక్రింద పనిచేసేవాళ్లు ఎవరూ లేరు. మడుగు కట్టుకుంటే అందిచ్చేవారు ఎవరూ లేరని వంటచెఱకులు, ఉప్పూ, బియ్యము అన్నీ తీసిపెట్టికొనివేస్తుంది వంటకు.

పాపము ఆవిడకు ప్రొద్దున్నే లేచినది మొదలు రైలుబండికి వెళ్ళేవాళ్లకు ఉన్నట్లే తొందర. ఒకనాటిదా! నిత్యమూ ఒకే రీతి. మా ఇంటికి నలువైపులా అద్దెకు ఉన్న అందరు—కొందరు అంగళ్లకు, కొందరు ఆఫీసులకు, కొందరు మిల్లులకు వెళ్ళేవారే, ప్రొద్దున పది గంటలు టంగున కొట్టేసరికి. వారందరి ఇల్లాండ్రకు ఇదే బెడద లేచినది మొదలు. కాని కలిగినవాళ్లు కొందరు చేతిక్రింద పనిమనుష్యుల పెట్టికొని వెళ్లతీసుకుంటారు. లేనివాళ్లుగాని, మధ్యరకపు యింటివాళ్లు ఏమి పెట్టి పనిమనుష్యులను ఉంచుకోగలుగుతారు? వచ్చినట్లు అన్ని పనులు యిల్లాలే చూచుకోవాలిగదా! పాతివ్రత్య లక్షణాలలో ఇటువంటి విధులుకూడా ఉండి బీదసాదల అందరి కుటుంబ జీవితమునుకూడా చక్కబరుస్తూ ఉన్నాయి ఆచారంగా. లేకుంటే కొద్ది సంపాదనలలో బ్రదుకవలసిన గృహయజమానులకు దేవుడే దిక్కుగదా!

వద్దంటే మా ఆవిడ చన్నీళ్లే రోజు స్నానము చేస్తుంది ఏకాలమైనా. ఏవో జపాలు, పూజలు, నిష్ఠలూను. ఎన్ని మాటలకు తల ఒగ్గినా ఆచార విషయములో ఒక్కమాట వ్యతిరేకముగా రాని



యదు. ఆచారమంటే అంత పట్టుదల. ఆచారమే అని పెట్టుపోతలలోను, మాల మాదిగ అను భేదం లేకుండా ఆకలి దప్పులను విచారించుటలోను లోపము చేస్తుంది అని అనుకోకండి. స్వహస్తపరహస్తంగా సేవచేసే రకము. అన్నిటిలోకి నాకు నచ్చింది యిదే.

"ఏమండీ! ఏమండీ! లేచారా?" అని మా ఆవిడ మెల్లగా పిలిచినట్లు తోచినది.

"ఏమి?..." అంటూ నిద్రమబ్బులో ఉన్న కండ్లను నులుముకొని చూచా. చేతిలో ఆముదపు దీపము పుచ్చుకొని దగ్గర నిలుచుండి ఉన్నది ఆవిడ.

"ఏమి లేదండీ? నెల ముగియటానికి ఇంకా ఎన్నాళ్లున్నాయి?"

"నీకు నెలతో నేమిపని పడింది ఈ వఱువాత? ఏ డైరీ (దినచర్య) వ్రాయాలి?"

"మీ ఒక్కరికే డైరీలు ఉంటాయా?"

"ఏమిటో చెప్పవదూ? ఈ సరిగమ పదనిసలెందుకు గాని?"

"కోపపడకండి చెప్తాను. బియ్యము నిండుకుంటూ ఉన్నవని" వినేసరికి నిద్ర అమాంతము తేలిపోయింది. ఆలోచన బయలుదేరింది. ఒక విధముగా అసహ్యతకూడ పొడకట్టింది.

"ప్రొద్దున్నే దరిద్రపు లేమిడి భాగవతము, పాడు సంసారము, వెధవ రోజులు, అప్పుడే అయినవా 20 శేర్ల బియ్యము! తెచ్చి పది రోజులు కాలేదు?" అను మాటలు నా నోటి నుండి వెళ్లాయి.

"పది రోజులంటారూ? ఒక్కళ్ళమేనా? చెప్పండీ!"

"ఔను, వచ్చారు..."

"మీరే, వచ్చినవాళ్ళను చూచేసరికి ఇల్లును మమ్ము మఱచి, భోజనముచేసి వెళ్ళండి అని బల

వంతము చేస్తారు. ఇంట్లో ఏమీ అననీయరు. బియ్యము లేవు అంటే ఇప్పుడు విసుర్కిస్తారు."

"కాదన్నానా? మరి?"

"ఎట్లో ఈవేళ గడుస్తాయి. అప్పటివరకు బియ్యము తేవాలి? ఇక మీ యిష్టము."

ఇది గృహప్రభుత్వ శాసనము. బాహ్యప్రభుత్వశాసనము దీనికి విపరీతము. ఎవరి రేషను వారికే చాలకుండే రోజులలో నాకెవరిస్తారు? ప్రత్యేక కూపన్‌లు యిస్తున్నాడట మా ఆఫీసు బంట్రోతు వెళ్ళితే రేషన్ అధికారి. ఆవరకు చికాకు పుట్టి "దరిద్రము కూలా? ఈ అప్రశస్తము 'తేభ్యము' ఇంత పొద్దుముఖాననే చెప్పాలి? ప్రొద్దు ఎక్కిన తరువాత చెప్పకూడదా? ఈ పూట గడిస్తే..." అన్నాను అప్పటికి త్రోసి పుచ్చుతూ.

ఏమీ కిక్కురుమనకుండా వెళ్ళింది తన పని మీద ఆవిడ.

అనుష్ఠానము పూర్తిచేసికొని కూర్చున్నానో లేదో కుర్చీమీద—"పంతులుగారూ?" అనే కేకలు వినబడ్డాయి బయటినుండి. ఎవరినో అని ఊరకున్నాను. ఇంకా వినవస్తూ ఉన్నాయి. తుదకు నన్నే అని కూడ తెలియవచ్చింది ఆ పిలిచే పిలుపు. వెళ్ళి చూచాను. ఎవరో బ్రాహ్మణుడు. పాపము దూరమునుండి వచ్చాడు. రాత్రి భోజనము లేదట. వైశ్వదేవపరుడు. ఎక్కడా ఆచారము జరుగదట. ఇంకా ఏమేమో చెప్తున్నాడు తన గొడవ. వినేసరికి "రాండి! నిరభ్యంతరముగా! మీబోటి మహామహులు దయచేయడము మా భాగ్యము" అన్నాను ఆలోచించకుండా లోపలికి పిలుచుకొని వస్తూ. ఆ బ్రాహ్మణుడు తన దేవతార్చనను యింటిలో ప్రవేశపెట్టాడు. "ఇంకొకరికి కూడ వంట చేయ"మని సందేశము మా ఆవిడకు అందజేసాను.

గడియారము ముండ్లు తొమ్మిదిన్నర సూచిస్తూ ఉన్నాయి. బ్రాహ్మణుని ఆహ్నికము పూర్తి అయింది. విస్తళ్ళలో వడ్డించారు. నివేదనలైనవి.

"మాస్టరుగారండీ!" అంటూ ఎవరో వెలుపల పరిచయమైన గొంతువారు పిలుస్తూ ఉన్నారు. ఎవరా అని చూచాను. మా రామశాస్త్రి ఆ వచ్చినది.

"ఏమోయి? ఎప్పుడు రావడము?" అన్నాను.

"కనబడడములే, వేమము? ఇప్పుడే బస్సు దిగి వచ్చాను. స్కూలువేళ అవుతూ ఉన్నది. సంచి ఇక్కడ ఉంచాను. వెళ్ళుతూ ఉన్నాను" అన్నాడు శాస్త్రి.

"భోజనమయినదా?" అన్నాను, అందునా? వద్దా అని సంగుతూనే స్నేహబాధ్యతకు కట్టుబడి—

"లేదురా? ఎక్కడిది? ఉదయము కాక ముందే బయలుదేరుతుంది బస్సు" అన్నాడు చనువుగా.

"లేవరాదూ?" అన్నాను బహుశః బడితొందరలో వెళ్ళుతానంటాడన్న ధైర్యముతో.

"లేవమంటావా" అన్నాడు నిరాఘాటముగా.

ఏమి అంటానూ? ఇంటిలో అన్నము మా ఆవిడ భాగము ఉన్నది మేము అందరము కూర్చుంటే. ఎట్లాగో సర్దుకోవచ్చులే అనుకుంటూ "లే...రా! త్వరగా..." అన్నాను కొండి ధైర్యము చేసికొని.

"అన్నము ఉన్నదా?" అన్నాడు శాస్త్రి.

దానికి ఏమి అనాలి? లేదందునా? అనటము మర్యాదేనా! ఒక స్నేహితునితో.

"అన్నానికి కొఱవ ఏమిటిరా? ఇచ్చేవాడు దేవుడు. అట్లా అంటావూ?" అన్నాను కొంచెము డాంబికముగా.

"లేదురా! ఒకటే కూపన్ బియ్యము. రెండవది మరల వంట చేయవలసి ఉంటుందేమో? ఇంతగా నీవు అన్నతరువాత వెళ్ళడం సమంజసము కాదు" అంటూ లేచాడు భోజనానికి అరమర లేకుండా.

మా ఆవిడ సన్నగా తన కోఱచూపులను వర్షించినది నామీద 'కొంపలో ఏది ఎట్లున్నా మీరింతేనా చేసేపని' అన్నట్లు. చూచి చూడనట్లు తల వంచుకున్నాను—అన్నీ గ్రహించీ గ్రహించనట్లు. ఎవరికి తెలుస్తాయి, ఈ గొడవలు! పాపము వచ్చిన అతిథులకు ఏమి పని వీటితో?

"అమృతోపస్తరణమసి, స్వాహా" అంటూ ఉన్నాము. "అబ్బాయీ!" అనే కేక గుమ్మము లోనుండి వినవస్తూ ఉన్నది. ఎవరని మా ఆవిడ వెళ్ళినది. నాకు గుండెలో పింఛంపిలకం అంటూ ఉన్నది మళ్లీ ఎవరా అని! ఇంతలో వచ్చినది ఆవిడ మా చిన్నాయనగారి కోడలు చెల్లెలు పెనిమిటి మేనమామగారితో లోపలికి. "ఏమి మామగారూ! కులాసేనా? ఎక్కడనుండి? భోజనానికి వస్తారా?" అన్నాను.

"కొంచెము ఆలస్యము ఉన్నది. కానియ్యండి మీరు. నేను అగ్రహారమునుండి ఇంటికి వెళ్ళుతూ ఉన్నాను రెండుగంటల బండికి. నీవు ఆఫీసుకు వెళ్ళుతావేమో ?"

"మళ్లీ ఎప్పుడు ?"

"వీలైతే వారమురోజులకు వస్తాను."

ఈ మాటలన్నీ ఏదో ధోరణిగా జరుగుతూ ఉన్నాయి తమంతటతామే, వీరందరికి ఎట్లా జరగాలి ? మా ఆవిడ తిండి ఎల్లాగు ? అనే ఆందోళన ఒకవంక పీడిస్తూ ఉన్నది.

మా భోజనాలైనాయి. మా దారిన మేము వెళ్ళాము.

అయిదున్నర గంటలైనాయి. నేను ఆఫీసు నుండి బయలుదేరాను ఇంటిదారి బట్టి. ఏదో స్నేహితునిదగ్గర రేషన్ కార్డు ఒకటి దొరకినది కాని ఆఫీసు పని హడావిడిలో వెళ్లడానికే తీరలేదు. ఒకటికంటె ఒకటి బలమైనవే ఈ రెండు. ఇంటి అక్కరలు, ఆఫీసు విధులు.

"ఏమోయ్ బావా ? ఉన్నావా ?" అంటూ పిలుపు వినవచ్చినది. పిలుపు పరికించుతూ ఉన్నాను, ప్రత్యక్షమైనాడు మా బావమరది నరసు.

"ఏమిరా ? ఎప్పుడు వచ్చావు ? అప్పుడే వెళ్ళుతూ ఉన్నావూ ?" అన్నాను.

"ఇంటికి వెళ్ళాను. చూచా ? మీరుఎవరూ ఉన్నట్లు లేరు తాళము వేసి ఉంది ఇంటికి. ఊరికి ఎక్కడకైనా వెళ్ళారేమో అనుకొన్నాను. ఎవరిని అడిగినా ఎరుగమన్నారు. బస్తీవాళ్లు మాట్లాడరు బావా ? పల్లెటూరివాళ్ళ ఈ వేషము చూస్తే ?"

"ఇక్కడే ఉన్నాముగా ! ఎక్కడకూ వెళ్లలేదూ ! పోదాము పదా !" అంటూ సాగాము ఇంటి వంకకు. నరసు ఈ మాటలు పరిహాసముగా అన్నాడేమో అనుకొన్నాను, కాని గుమ్మము దగ్గరకు వచ్చి చూస్తే నిజంగా బీగము వేసియే ఉన్నది. మా ఆవిడ ఎక్కడకు వెళ్ళి ఉంటుంది ? ఎక్కడికి సహజముగా వెళ్ళేది కాదే నాకు తెలియకుండా ? ఇంటి మీదికి విసిగి ప్రాణత్యాగము చేయలేదుగదా ! 'శాంతం పాపం ?' అశ్లీలము శమించుగాక ! నరసుకు ఈ మాటలు చెప్పేవి కావని వేరే చెప్పాలి ? లోపల ఉద్వేగము, విచారము తొందరిస్తూ ఉన్నాయి. ఎవరికి తెలియదంటారు మా ఆవిడ ఎక్కడ వెళ్లినదంటే


కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి.

మా ఔషధ రాజములే !!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, ఆరోగ్యతాప్రతములు ఉచితము !

రెడ్డి & కో., (రిజిష్టర్డు) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, తూ. (గోదావరిజిల్లా)

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ గాంధినగరం ★ వాల్తేరు R. S. ★ కటక్ బక్సిబజార్ ★ సికిందరాబాదు 3560 కింగ్సువే

నెల్లూరు కాపువీధి ★ ఫజిల్ నగర్ గోరక్ పూర్

పోయగువారు. ఏమి పలుకకుండా నరసు గుమ్మంలో అరుగుమీద మౌనం మేఘం లెక్కపెడుతూ కూర్చున్నాడు. నేను ఎటూ తోచక నిలుచున్నాను దిక్కులు చూస్తూ అదృష్టాన్ని దూరుతూ, భవిష్యత్తుకై యోచిస్తూ, నిరాశ విసుగుతో.

"ఏమండోయ్! నేను ఇక్కడే నేనున్నాను. ఏమనుకుంటూ ఉన్నారో, రాండి!" అని దొడ్డి వాకిలి లోపలినుండి మెల్లగా పిలుపు వచ్చింది. తటాలున ఆశారేఖలు పొడసూపినవి. కోపము, సంతోషము రేకెత్తినవి ఒక్కుమ్మడి. ఇంటిలో ఏమి ఉన్నదో? ఏమి లేదో? 'వచ్చినవాడు బావమరది' అన్న తొందరతో లోనికి వెళ్లాను. నరసును లోనికి రమ్మనడముకూడా మరచి.

"ఈ వేళ ప్రొద్దుటినుండి వంటయింటిలోనే సరిపోయింది. పావుశేరు పావుశేరు బియ్యముగా పది వంటలు చేసి ప్రాణము ముక్కులోనికి వచ్చినది. మనకు బదులు పెట్టవలసిన బియ్యము ప్రక్కయింటివాళ్ళు పెడితే తెచ్చి గడిపాను. ఉన్న వాటితోనైనా నెల గడుపుదాము. వచ్చే జనముతో విసిగి బయటివాకిలికి బీగము బిగించి లోపల కూర్చున్నాను. ఏమి చేయమంటారు వేగలేక. ఎవరెవరో వచ్చిపోయారు. ఇక ఈ పూట ఎవరువచ్చినా వారికి వంటచేయనని దీక్షపట్టాను" అని సాగించింది తన వృత్తాంతము శపథ జుగుప్సా పూర్ణముగా.

"ఎవరి తిప్పలు ఏమో కాని, నావిషయమో?" అన్నాను లోపల పొంగివస్తూవున్న నవ్వును ఆపుకొంటూ.

"మీరు తప్ప, అని అన్నానండీ!" అన్నది బుగ్గ సొట్టపడేటట్టు నాజూకుగా నవ్వుతూ.

"ఇంక ఎవరువచ్చినా చెయ్యనే చెయ్యవా? చెప్పు నిజముగా?" అన్నాను మందస్మితముగా.

"ఆఁ! మీరు తప్ప ఎవ్వరికి చెయ్యనండీ! నిజముగానే, దీక్ష పట్టానంటిగదా!"

"సరే పెద్దవాకిలి తీసి చూడు! ఎవరన్నా వచ్చారేమో?"

"పోనిస్తురూ! ఎవరూ రావద్దు గాని, ఈ పూటకు ఊరుకోండి."

"వాకిలి తీయక అట్లానే ఉంచుదామంటావా? ఎవరైన జూచినా ఏమనుకుంటారూ? తీతాము వాకిలి" అని బీగపు చెవులు తీసికొని వెళ్లి బీగము తీసి వాకిలి తెరచాను. పిలువని పేరంటముగా దూరాడు 'నరసు' దీక్ష పట్టిన తన అక్కయ్యను చూతామని యింటిలోకి, నా వెంట.

## తెగించి, ధైర్యం చేశా—

• ఐ. ఎస్. ఎన్. మూర్తి •

★

ఎప్పణ్ణుంచో ఎప్పణ్ణుంచో
ఒకటే కోరిక కవినౌదామని
కథ రాద్దామని.
ఏర్చికూర్చి కష్టపడి
వ్రాశా నొక చిన్నకథా
పంపించా నొక పత్రికకూ
వచ్చేసిందీ
వెంటనె తిరిగొచ్చేసిందీ
తెచ్చిందీ
నాకెంతో నిరుత్సాహం.
ఆలోచించా ఆలోచించా
తెగించి ధైర్యం చేశా—
ఎప్పటిదో యొక పాతపత్రికలో
ప్రచురించిన చిన్నకథా
చాలా బాగున్నది
పేర్లు మార్చి పంపించా
సొంతంగా యింకో పత్రికకూ.
వెంటనె ప్రచురించారూ
నా కొచ్చిందీ యుత్సాహం
ఎడిటరు దగ్గరనుంచీ
అభివందనాల ఉత్తరం.

---

నేను మా ఆవిడ చూపులను గమనిస్తున్నాను అతిశ్రద్ధతో. మొదట కొంచెము "వీరు అన్నట్టే ఎవరో 'శ్రావణమో' 'భాద్రపదమో' వచ్చారురా!" అన్నట్లు బెదరిపడి చూచింది. క్రమేణ వాడి చూపులు, వాలుచూపులుగా మారి ఎక్కడలేని వాత్సల్యాన్ని ప్రేమను కురిపించసాగినవి.

"ఏమిరా 'నరసూ!' ఎప్పుడురా వచ్చావు? నాన్న అమ్మ బాగున్నారా? చెల్లి బాగున్నదా? అంటూ ఉన్నది పొంగిపోతూ ఉన్న సంతోషముతో. వాడు ఏమో చెప్పుతూ ఉన్నాడు. నేను మాత్రము "ఏమేయ్! దీక్ష! దీక్ష!! ఏమి చేస్తావు?" అని దీక్షను జ్ఞాపకము చేయదలచి చూపులో చూపు కలుపబోతూ ఉన్నాను, కాని ఆవిడ నా ముఖమువైపు చూస్తే ఒట్టు. తానూ తన తమ్ముడు ఒకటైనారు. ఆ ధోరణిలో ఏమేమి వంటలు చేస్తున్నదో! దీక్ష ఏమైనదో?